# రైతులకు ఏలాంటి యురియా కొరత రానివ్వోద్దు: కలెక్టర్

**సూర్యాపేట సెప్టెంబర్ 09 మనం ప్రతినిధి:** జిల్లాకు అవసరమైన యూరియాకు సంబంధించి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చేసేందుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డితో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ చర్చించి, కావాల్సిన వెయ్యి మెట్రిక్ టన్నుల యురియాను కేటాయించినట్లు కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గత కొన్నిరోజులుగా జిల్లా వ్యాప్తంగా రైతులకు కావాల్సిన యూరియా కొరత ఏర్పడటంతో కలెక్టర్ విషయం తెలుసుకుని, మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రైతులు పడుతున్న ఇక్కట్లను తెలుసుకున్న మంత్రి వెంటనే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికి ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చేసేందుకు కావాల్సిన యూరియాను జిల్లాకు కేటాయించేలా తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలని వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు.




# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 10 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


# కోవర్టుల... కుతంత్రాలు..?



- నమ్ముకున్న వాళ్లే జూల్లను జూలిపిస్తున్నారా
- చుట్టూ తిరుగుతున్నవారే గోతులు తీస్తున్నారా..?
- సొంత పార్టీలోనే మంత్రికి వ్యతిరేక పవనాలు అంటూ విమర్శలు
- గుట్టుగా సాగుతున్న లోపాయికారిక వ్యవహారాలు
- ఇప్పటికే చాపకింద నీరులా అసమ్మతి వాదులు

**సూర్యాపేట సెప్టెంబర్ 09 మనం ప్రతినిధి:**

సూర్యాపేట నియోజకవర్గ అధికార బిఆర్ఎస్ పార్టీలో గుట్టుగా కోవర్టులు కొందరు కుతంత్రాలు సాగిస్తున్నట్లు...... విస్మృత స్థాయిలో ప్రచారం వినిపిస్తుంది...... ఈ నియోజకవర్గంలో రెండు పర్యాయాలు శాసన సభ్యుడిగా విజయం సాధించి రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి సొంత పార్టీ శ్రేణులే కొందరు కోవర్టుల అవతారం ఎత్తి.... చాపకింద నీరు అన్న చందంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు మంత్రి సన్నిహిత వర్గాలు ఆందోళన చెందుతున్నాయి..... మంత్రి ముఖ్య అనుచరులుగా ఉన్నవారిలో కొంతమంది వ్యతిరేక కార్యక్రమాలకు ఆద్యాం పొస్తున్నారనే ఊహగానాలు ఆ పార్టీ వర్గీయుల నుండే వినిపిస్తు ఉండటం విశేషం...... అధికార బిఆర్ఎస్ పార్టీలో ఆది నుండి కొనసాగుతున్న ఉద్యమకారులు బిఆర్ఎస్ నాయకులు వీరి ఓవర్ యాక్షన్‌ను చూసి బిత్తర పోతున్నారు... పేటకు మంత్రి రాగానే తన వద్దనే తిరుగుతూ జపం చేస్తున్న నాయకులు కొందరు ఆయనను అబాసుపాలు చేస్తున్నారని ఉద్యమకాలం నుండి పని చేస్తున్న నాయకులు కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు....... మంత్రి జగదీష్‌రెడ్డికి అడుగులో అడుగై నడిచిన నాయకుల్లో ఒకరిద్దరికి మాత్రమే పదవులు దక్కి న్యాయం జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి..... ఇప్పుడేమో వివిధ పార్టీల నుండి వచ్చిన వలస నాయకులకు పదవులు ఇచ్చి వెంట తిప్పుకోవడం సామాన్య కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు....... అంతేకాకుండా ఆ నాయకుల ఓవర్ యాక్షన్ చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.... గతంలో ఉన్న పార్టీల్లో జిమ్మిక్కులనే ఇక్కడ కూడా ప్రదర్శిస్తుండటం చూసి పలువురు కార్యకర్తలు, నాయకులు అవాక్కు అవుతున్నారు..... ఇటివల బిఆర్ఎస్ పార్టీలో తిరుగుబాటు బావుట ఎగురవేసిన ఓ నాయకుడు ఈ విషయాన్ని కళ్లకు కట్టినట్టుగా ప్రస్తావించడం గమనార్హం.... ఉద్యమ కాలం నుండి స్థానికంగా అధికార పార్టీకి అండగా ఉంటు అన్ని సందర్భాలలో సహాయ సహకారాలను అందిస్తున్న తమను సెగ్మెంట్ పార్టీ అగ్రనాయకత్వం చులనగా చూడటం ఎంతవరకు సబబమని ఆరోపిస్తు, నిజమైన ఉద్యమకారులనాటి అనుచరులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమలో తామే నలిగి పోతు మౌనంగా ఉంటున్నారు....... అంతేకాకుండా నాన్‌లోకల్ నాయకులు పట్టణంలో జరిగే కార్యక్రమంలో ప్రత్యక్షమవడం పలు సందర్భాలలో మంత్రి దృష్టికి తీసుకోచ్చేందుకు ప్రయత్నించిన లాభంలేకుండా పోయిందని, కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.....

2లో...



## కాళోజి ప్రతి అక్షరం ప్రజల పక్షమై పోరాడింది..!

**- ప్రశ్నించడమే సమాజ అభివృద్ధికి నాంది..! - మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి..!**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09 (మనం న్యూస్) :** పేద ప్రజలు అణచివేత, దౌర్జన్యాలకు, వివక్షకు బలవుతున్న వేళ అన్యాయాన్ని ఎదిరించిన వాళ్లు నాకు ఆరాధ్యులని తేల్చి చెప్పి బానిస బతుకుల్లో ఉత్తేజాన్ని నింపిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన ఆలోచనలకు సిరాచుక్కలుగా మార్చి కాగితపు పుటలపై అమర్చిన ప్రతి అక్షరం ప్రజల పక్షమై పోరాడిందని ఆయన ఆశయాలను సాధించాలని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అన్నారు. ఆదివారం స్థానిక డీఎస్పీ ఆఫీసులో కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కవిత్వాన్ని జనం కోసం ఉపయోగించారన్నారు. వ్యక్తి, కుటుంబం కోసం పని చేసే వారి కంటే సమాజ అభ్యున్నతికి కృషి చేసిన వారికి జనంలో శాశ్వత గుర్తింపు పొందుతరాన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ సుధాకర్,బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్, యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య, సుదర్శన్ రెడ్డి, మధు కుమార్,సత్యం,శ్రీనివాస్ తదితులున్నారు.

## చిన్న వయసులో ఖురాన్ చదవడం నేర్చుకోవడం హర్షణీయం

**- రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ**



**నల్గొండ సెప్టెంబర్ 9 (మనం ప్రతినిధి) :** చిన్న వయసులో ఖురాన్ చదవడం నేర్చుకోవడం హర్షనీయమని రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ అన్నారు.నల్లగొండ మదీనా మస్జిద్ లో జరుగుతున్న రెండవ అఖిల భారత ఖురాన్అ,జాన్ పోటీలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హెూం శాఖా మాత్యులు మహమూద్అలీ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాం మతం యొక్క పవిత్ర గ్రంథంగా పరిగణించబడే ఖురాన్ పోటీ అనేది ఖురాన్ చదివే నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి జరిగే ఒక కార్యక్రమం అని, పోటీలో పాల్గొనే అభ్యర్థులు లెక్క లేనన్ని గంటలు సాధన చేస్తారని వారిని హాఫిజ్ అని సంభోదిస్తారని ఆయన తెలిపారు. అతి చిన్న వయస్సు నుంచే ఖురాన్ పట్ల వారి అభిరుచి,అంకితభావం ప్రదర్శించి నేర్చుకుంటారనీ ఇది నిజంగా ప్రశంసనీయమని తెలిపారు. ఈ పోటీలలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారు. ఇలా వివిధ రాష్ట్రాల నుంచి నల్లగొండ కు విచ్చేసి తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థుల ఔత్సాహాన్ని ఆయన కొనియాడారు.యువతలో ప్రతిభను వెలికి తీయడానికి ఖీరాత్ కమిటీ నల్లగొండ వారు చేస్తున్న కృషి అభనందనీయం అని ఆయన అన్నారు. ప్రత్యేకించి హాఫిజ్ ఖారి నిజాముద్దీన్ గారిని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎస్పీ అపూర్వ,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ స్టేట్ సెక్రెటరీ నిరంజన్,జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, డి.ఎస్.పి సామ్ నారాయణ్ సింఘ్,తెలంగాణ హజ్ కమిటి సభ్యులు మరియు 26వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ అజీజుద్దీన్ బషీర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,నల్లగొండ లైబ్రరీ చైర్మన్ శ్రీ రెగట్టే మల్లికార్జున, కో ఆప్షన్ మెంబర్ జమాల్ ఖాద్రీ, జాఫర్, సోహైల్,మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు అహ్మద్ కలీం, లతీఫ్, రావుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం

– సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

**హుజూర్‌నగర్,సెప్టెంబర్9,మనంన్యూస్ః** లోక్ ఆదాలత్‌లలో కేసులు రాజీ పడడం ద్వారా కక్షిదారులు సత్వర న్యాయాన్ని పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ తెలిపారు. శనివారం కోర్టులో జరిగిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి సీనియర్ సివిల్‌జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్‌జడ్జి మారుతిప్రసాద్‌లు మాట్లాడుతూ... దశాబ్దాల కాలం పాటు కోర్టు చుట్టూ తిరిగిన లభించని ఉపశమనం లోక్ ఆదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం మూలంగా కొన్ని నిమిషాల వ్యవధిలోనే 100శాతం ఉపశమనం పొందవచ్చునన్నారు. లోక్ ఆదాలత్‌లో జారీ కాబడిన అవార్డు అంతిమమైనదని దానిపై అప్పీల్‌కు వె ళ్ళే అవకాశం లేదన్నారు. దావా కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తిరిగి పొందవచ్చునన్నారు. రాజీమార్గమే రాజమార్గమని లోక్‌ఆదాలత్ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చునన్నారు. క్షణికావేశానికి లోనై నేరాలకు పాల్పడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక, మానసిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కక్షిదారులు క్షణికావేశాన్ని ఆదుపులో ఉంచుకోఎ ాలని, ప్రతి చిన్న విషయానికి కోర్టులను అశ్రయించడం ద్వారా కోర్టులపై పెండింగ్ కేసుల పెనుభారం మోపినట్లు ఉందన్నారు. చిన్నచిన్న విషయాలను గ్రామస్థాయిలో పెద్దమనుషుల మధ్య వర్తిత్వం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ ఆదాలత్‌లో గత రెండు సంవత్సరాల క్రితం విడిపోయిన భార్యభర్తలు తిరిగి ఒకటైనారు. క్రిమినల్ కేసులు 2882, సివిల్ కేసులు 01 కక్షిదారులు రాజీపడగా కేసులను కొట్టి వేశారు. బ్యాంక్ కేసులలో రూ. 55,600లు బ్యాంక్ చెల్లించే విధంగా అంగీకరించారు. అనంతరం



హుజూర్‌నగర్ కోర్టు న్యాయవాదుల సహకారంతో లోక్ ఆదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జడ్జిలు ప్రారంభించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లోక్‌ఆదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాస్‌రావు, కుక్కడపు బాలకష్ణ, కమతం నాగార్జున, షేక్. సైదాహుస్సేన్, సీఐ రామలింగారెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని 7 పోలీసుస్టేషనల ఎస్ఐలు, న్యాయశాఖ, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి హుజూర్‌నగర్‌లో ముత్యాలమ్మజాతర

- తెలంగాణలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు
- నేడు పెద్ద ముత్యాలమ్మ, రేపు చిన్న ముత్యాలమ్మ
- 14న కనకదుర్గమ్మతల్లి జాతర

**హుజూర్‌నగర్,సెప్టెంబర్9,మనంన్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద జాతరగా హుజూర్‌నగర్‌లోజరిగే ముత్యాలమ్మ జాతరకు పేరుంది. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించనున్న ముత్యాలమ్మ జాతరలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 3రోజుల పాటు ప్రభబండ్లు కట్టి సాంప్రదాయపద్ధతిలో మొక్కులు, మహిళల బోనాలు చెల్లించుకుంటారు. నేడు ఆదివారం 6వ వార్డు పరిధిలోని సుందరయ్యనగర్‌లో ఉన్న పెద్ద ముత్యాలమ్మ, రేపు సోమవారం 15వ వార్డులో ఉన్న చిన్న ముత్యాలమ్మ తల్లికి, 14న గురువారం 10వ వార్డులో ఉన్న కనకదుర్గమ్మ తల్లి జాతర నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇప్పటికే పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. జాతరలో భక్తులు అమ్మవార్లకు కోళ్లు, మేకలను బలివ్వడం, మహిళలు, యువతులు సాంప్రదాయ పద్దతిలో బోనాలు చెల్లింపులు, ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలపై రంగురంగుల ప్రభలను విద్యుత్‌ధీపాలతో అలంకరించి డీజే చప్పుల్ల నృత్యాలతో అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

**జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు...** ముత్యాలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముత్యాలమ్మ జాతర ఉత్సమ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయాల వద్ద పోలీసు శాఖ సహకారంతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకోవ



డానికి క్యూ లైన్‌లు, పార్కింగ్ సౌకర్యం, ప్రభ బండ్లు రావాడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. డిఎస్పీ ప్రకాష్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలతో నాటు 300ల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్త్ నిర్వహించనున్నట్లు సీఐ రామలింగారెడ్డి తెలిపారు.

# తీర్మాణాలు లేకుండా బిల్లులు ఎలా చేస్తారు

– అవినీతి అధికారులైన ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలి – ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

**హుజూర్‌నగర్,సెప్టెంబర్9,మనంన్యూస్ః** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరైన నిధులకు సంబంధించి పనుల తీర్మాణాలు లేకుండా బిల్లులు ఎలా చేస్తారని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీడీవో శాంతకుమారి, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి సహ ఉద్యోగుల నుండి, కాంట్రాక్టర్ల నుండి, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని, సహచర ఉద్యోగస్తుల వేతనాల బిల్లులు చేయాలన్న లంచం ఇవ్వాల్సిందే అని స్వయంగా బాధితులు తనకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. వారిపై చేస్తున్న ఆరోపణలకు నాదగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని ఇదేమిటని వారిని అడిగితే ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తనపై దుష్ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇప్పటికే వీరిపై జిల్లా కలెక్టర్‌కు, పంచాయితీ అధికారికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశామన్నారు. బీసీ వర్గంలో అట్టడుగు కులానికి చెందిన తనకు కార్యాలయంలో కనీస మర్యాద ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని అంతేకాకుండా కొంతమంది ఎంపీటీసీలు అవినీతి అధికారులకు వత్తాసు పలుకుతూ తనపై అవిశ్వాస తీర్మాణానికి తెరలేపారన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకే అందాలని అవినీతికి



పాల్పడుతున్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు.

## కోవర్టుల.... కుతంత్రాలు......?

(మొదటిపేజీ తరువాయి)

. దీంతో పాటు పట్టణంలో కీలకంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొంతమంది మంత్రికి చెప్పుకోలేక తమలోతామే..మదనపడుతున్నారు..... ఒకవేళ మంత్రి చెంతకు ఈ తతంగాన్ని తీసుకెళితే ఎక్కడ కన్నెర్ర చేస్తారోనని సాహసించడంలేదు..... సూర్యాపేట నియోజకవర్గాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేసిన పనులను.... ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారే అపవాదు సామాన్య కార్యకర్తల నుండి వినపడుతుంది...... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి వద్ద నున్న కోటరి నాయకులలో ఎవరు పక్కలో బల్లెంలా మారనున్నారో వేచి చూడాల్సిందే మరి...... ఇదంతా ఒకెత్తైతే గతంలో పదవులను ఆశించి పెద్ద ఎత్తున డబ్బును ఖర్చు చేసిన వారికి పదవులు రాకపోవడంతో తీవ్ర నిరాశతో కొట్టుమిట్టాడుతున్న విషయం తెలిసిందే..... జరుగనున్న ఎన్నికల్లో వారి దారి ఎటు అనే ప్రశ్న మంత్రి వ్యతిరేక వర్గం నుండి వినిపిస్తుంది.

## బాబు అరెస్టుకు నిరసనగా సిఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 09 మనం న్యూస్ః** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా పట్టణంలోని వాణిజ్య భవన్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను సూర్యాపేట జిల్లా ఇంచార్జ్, నియోజకవర్గ నాయకులు నాతాల రామ్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ...... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, 40 ఏళ్ల సూదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తిని అర్ధరాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో అరెస్టు చేయడం హేయమైన చర్యఅని, దీనిని టిడిపి నాయకులు, కార్యకర్తలు మాత్రమే కాకుండా యావత్తు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైన మాజీ సిఎం నారా చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ధరావత్ వెంకన్న, నాగయ్య, కారింగుల సైదమ్మ, వెంకన్న, లింగ య్య, వీరాచారి, లింగయ్య, యాదగిరి, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్09(మనం న్యూస్)ః** రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందాచారి అన్నారు. శనివారం జాజిరెడి గూడెం మండలం కొమ్మాల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొమ్మాల, కాసర్లపహాడ్ గ్రామాలకు చెందిన 150మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు దళితబంధు, గృహలక్ష్మీ, బీసీ బంధులలాంటి పథకాలతో నిర్బంద చేరికలు చేర్చుకుంటున్నారన్నారు. ఇటీవల పంట నష్టం పోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే రుణమాపి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, సర్పంచ్ గుయ్యాని బాబు, దాసరి సోమయ్య, బాకు మల్లయ్య, ఎల్లంల కొమిరెల్లి, దిర్శనపు యాదయ్య, రత్నం లక్ష్మాజీ, సంతోష్ మహారాజు, మందడి పూర్ణచంద్రారెడ్డి, రామవత్ శేఖర్, నర్సంగ కృష్ణమూర్తి, బింగి కృష్ణమూర్తి, నరేష్, విక్రం పాల్గొన్నారు.

# స్వాతి ఆర్తో కేర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**హుజూర్‌నగర్,సెప్టెంబర్9,మనంన న్యూస్:** పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి ఆర్తో మరియు యాక్సిడెంట్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఒక ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నప్పుడు ఆ ప్రాంతానికి రకరకాల ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ సెక్టార్ కూడా విస్తరిస్తుందని, నేడు అటువంటి అద్భుత స్థాయిలో హుజూర్‌నగర్ ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలు ఉండటం చాలా మంచిదని, ప్రాణాలు కాపాడే అతి విలువైన సమయంలోనే ఆసుపత్రికి చేరుకవాల్సిన ఉంటుందని అందుబాటులో ఉంటే ప్రాణాలు కాపాడుకోగలుగుతామన్నారు. ఆసుపత్రి యాజమాన్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, రోగులని బాధితులని ప్రేమతో, ఓపికతో చూడాలని, వైద్య ఖర్చులు కూడా పేదవారు సైతం చికిత్స చేయించుకునేలా



ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో డా. అనంత్‌శేఖర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

**హుజూర్‌నగర్, సెప్టెంబర్9,మనంన్యూస్:** ఈనెల 18-22వరకు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ అన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు శనివారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.... బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులలోనే మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ పెట్టి ఆమోదిస్తామని అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు దాటిన నేటికి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైన 18న జరగనున్న



సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆమోదం తెలుపుతూ తీర్మాణం కాపీను పార్లమెంట్‌కు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, కస్తాల శ్రావన్‌కుమార్, వెంటకేశ్వర్లు, మాదాసు గోపి, బండారి వీరబాబు, ఆరికెళ సైదులు, మహేష్, నరేందర్, యాకూబ్, లక్ష్మీనారాయణ, భద్రి, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌పై నుండి పడి యువకుడు మృతి



**నడిగూడెం, సెప్టెంబర్09(మనం న్యూస్):** బైక్‌పై నుండి పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన నెగుడు మండల పరిధిలో కాగితరామచంద్రపురం మోటార్ సైకిల్ తీసుకొని తన యొక్క పని మీద నాయకన్‌గూడెం రాత్రి 9గంటలకు వెళ్తుండగా గ్రామ శివారులో బాణాల ప్రవీణ్ పొలం వద్ద ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ టైర్ పగిలి మోటార్ సైకిల్ అదుపు తప్పి చెట్టుకు గుద్దుకోవడం వలన నీలకంఠం సతీష్ రోడ్డు ప్రక్కన పొలాల్లో పడిపోయి తలకు మరియు చేతులకు బలమైన గాయాలు తగలడం వలన అక్కడికక్కడే మృతి చెందాడు. సతీష్ భార్య అయిన నీలకంఠం సునీత ఫిర్యాదు మేరకు నడిగూడెం ఎస్ఐ ఎం ఏడుకొండలు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నృసింహసాగర్ బాధితులకు అండగా ప్రభుత్వం...

**- మౌలిక వసతుల కల్పన కింద 26.50 కోట్ల నిధులు........**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి........**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** బస్వాపూర్ రిజర్వాయర్ లో భూనిర్వాసితులు లప్ప నాయక్ తండ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగేంత వరకు మిశ్రమంచకుండా వారి అభివృద్ధికై తోడ్పాటు అందిస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. శనివారం బస్వాపూర్ రిజర్వాయర్ లో మునుగుతున్నటువంటి భూ నిర్వాసితులకు వసతి గృహ సముదాయముకు భూమికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ దాతర్ పల్లి గ్రామంలోని 30 ఎకరాలలో గృహ సముదాయం నిర్మించి దాంట్లో పాఠశాల ,అంగన్వాడి, ప్రభుత్వ వైద్యము అకాన దవాఖాన తో పాటు ప్రకృతి వనాలు ఇండోర్ గేమ్స్, పంచాయితీ కార్యాలయం భవనం సంబంధించినటువంటి ప్రతి ఒక్క టి వాళ్లకు సమకూర్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ దృష్టికి తీసుకు వెళితే వారు స్పందించడంతో వారికి సముచిత న్యాయం చేయడం జరిగిందని వారికి పక్కా డీటీసీపీ లేఅవట్ తో పాటు పక్కా గృహ నిర్మాణాలను చేపట్టి అందించడం జరుగుతుందని అన్నారు. యాదాద్రి భువనగిరి



జిల్లా నే బంగారు మాగాణిగా మార్చే నృసింహస్వామి జలాశయం నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తామని ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారు అన్నారు. లప్పనాయక్ తండా వాసులకు దాతారుపల్లి ప్రాంతంలోని సర్వే నంబర్ 294లో 30.11 ఎకరాల భూమిని కేటాయించి ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ కింద 26కోట్ల 50లక్షలతో లే అవుట్ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునిత అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అప్ప నాయక్ తండ నిర్వాసితులు పాల్గొన్నారు

## మెట్ల నిర్మాణం పరిశీలన



**తిరుమలగిరి సెప్టెంబర్ 09 మనం న్యూస్:** పట్టణంలోని గుట్టపైనున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఆంజనేయ స్వామి ఆలయం వరకు పాదాచారులు వెళ్లేందుకు వీలుగా మెట్ల నిర్మాణా పనులను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యుదవ సంఘం నాయకులు వెంకన్న, రమేష్, సాంబయ్య, వీరేష్, నాయకులు కొమ్మడి కిషోర్‌రెడ్డి, ముఖేష్, మధు, సైదులు, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## బీసీ బాలికల గురుకులను ప్రారంభించి ఎమ్మెల్యే



**నేరేడుచర్ల,సెప్టెంబర్9,మనంన్యూస్:** మండల పరిధిలోని చిల్లేపల్లిలో సిటి సెంట్రల్ స్కూల్ అద్దె భవనంలో గుడుగుంట్లపాలెం బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీసీ గురుకుల బాలికల పాఠశాలను త్వరలో రూ. 3కోట్లతో నిర్మించబోతున్నట్లు తెలిపారు. బీసీ గురుకులాలు అన్ని ప్రస్తుతం చిల్లేపల్లి కేంద్రంగానే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గురుకుల పాఠశాల అదికారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అయిల్‌ఫామ్ సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్09(మనం న్యూస్):**

రైతులు అయిల్ ఫామ్ సాగును సద్వినియోగం చేసుకోవాలని పతాంజలి పుడ్స్‌లిమిటెడ్ ఆయిల్‌ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామంలో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని పతాంజలి పుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిల్ ఫామ్ తోటల సాగు చేసి నెలనెలా ఆదాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను ఉపయోగించుకొని రైతులు ఆయిల్‌ఫామ్ తోగలు సాగు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సామ అభిషేక్‌రెడ్డి, ఈపిసి మహేంద్ర, డ్రిప్ కంపెనీ ప్రతినిధి పసల సైదులు, యాదగిరి, సోమయ్య, వెంకన్న, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ- రాఘవపురం గ్రామాల మధ్య భీమ లింగం వాగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి:ఎండి జహంగీర్

**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** కూరెళ్ళ రాఘవాపురం గ్రామాల మధ్య ఉన్న భీమ లింగం కాల్వపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారంరోజు సిపిఎం ఆధ్వర్యంలో ధ్వంసమైన బ్రిడ్జిని పరిశీలించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 18 నుండి 28 వరకు సుమారుగా 10 రోజుల పాటు కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల బ్రిడ్జి వాగు పై నుండి ప్రతినిత్యం వివిధ పనుల కొరకు మండల కేంద్రానికి వాహనాలు వచ్చే పోయే ప్రయానికులు ప్రాణాలను చేతిలో పెట్టుకొని వాగు దాటవలన పరిస్థితి దాపురించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల నుండి కనీస స్పందన కరువైందని అన్నారు. గత సంవత్సరం జూలై మాసంలో కురిసిన వర్షాల వల్ల ఈ బ్రిడ్జి పూర్తిగా ద్వసం అయిన సందర్భంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలి, రెండు గ్రామాల రైతులు బావుల కాడికి పోవడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది ప్రయాణికులు రాకపోకలకు కూడా చాలా ఇబ్బందిగా ఉంది అని, అవతలకి వెళ్లాలంటే తిమ్మాపురం నుండి ఆరూర్ నరసాపురం మరియు రాఘవాపురం రావాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తంచేశారు.



కూరెళ్ళ రాఘవపురం గ్రామాల మధ్య ఉన్న కాలువ పై హై లెవెల్ బ్డ్జి నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, మండల కమిటీ సభ్యులు భాషా బోయిన బుగ్గయ్య, బండ బీరయ్య, అవనగంటి సోమయ్య, భాషబోయిన ఐలయ్య, నార్కపల్లి ముత్తయ్య, బుర్ర రాములు, ఉప్పల నరసయ్య, కన్నబోయిన ఐలయ్య, బుర్ర వీరమ్మ, సుధగాని కమల్ మరియు వడ్లకొండ రితీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం...



నాగార్జునసాగర్

**సెప్టెంబరు9మనం న్యూస్:** కాళోజీ నారాయణరావు 109వ జయంతిని పురస్కరించుకొని శనివారం నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ అస్తిత్వాన్ని, భాషను, యాసను ఎలుగెత్తి చాటారని, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, నిజాం దమన నీతికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఎక్కుపెట్టారని,పుట్టుక నీది చావు నీది బతుకంతా సమాజానిదేనని అంటూ ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న కాళోజీ మాటలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీలు రమేష్, ధనమ్మ పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలేరు బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న కళ్లెం శ్రీనివాస్ గౌడ్



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)** ఆలేరు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ శనివారం హైదరాబాదులోని బిజెపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నప్పటినుండి ఏబీవీపీలో విద్యార్థి యూనియన్ లో పనిచేశానని, బీజేవైఎం పార్టీకి ఎంతో సేవ చేశానని అనంతరం బిజెపిలో గత 15 సంవత్సరాలుగా పార్టీలోనే ఉంటూ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తున్నానని అన్నారు. గతంలో జడ్పిటిసి గా బిజెపి తరఫున తాను పోటీ చేయడం జరిగిందని తెలిపారు.గత 30 సంవత్సరాలుగా పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని అన్నారు. కార్యకర్తగా నాయకుడిగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడుగా అనేక కార్యక్రమాలు చేపట్టి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన తన సేవలను గుర్తించి రాష్ట్ర బిజెపి నాయకత్వం తనకు ఆలేరు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో టికెట్టు రావాలని కోరుకుంటున్నాను అన్నారు.

## బాల్నే పల్లి లో వైభవంగా ఆంజనేయస్వామి పండుగ



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 9, (మనం న్యూస్ ):** మండల కేంద్రం లోని బాల్నేపల్లి గ్రామ శివారులో కొలువైన ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం న%శీ%దు శనివారం అంగరంగ వైభవంగా స్వామి వారి పండుగ ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించినారు.ఈ పండుగ సందర్భంగాఅర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో భక్తులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది మొక్కలు తీర్చుకొన్నారు.అనంతరం స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.తదతానంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, సర్పంచ్ బీమ్లా నాయక్,%దీ=హా% మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను,మొల్కచర్ల ఎంపీటీసీ కుర్ర కాంతి,టీజీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఎంపీటీసీ బాలు నాయక్, స్వామి , అంజి పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడం హేయమైన చర్య

**యాదగిరిగుట్ట ,సెప్టెంబర్ 9 (మనం న్యూస్ ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో సేవ చేసినటువంటి నాయకుడు చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్ కుట్రపూరితంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని టిడిపి నాయకులు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ శనివారం ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య నాయకత్వంలో యాదగిరిగుట్ట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చే య ం డ ం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ నా య ం క ం ల ం వ ం చ ్ ్ర నరసింహా గౌడ్ చి త్తా ం ్ల శ్రీనివాస్ గౌడ్ కలెం.బాబురావు చల్లేరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఒద్దిగళ్ల బిక్షపతి మోటకొండూరు మండల పార్టీ నాయకులు గడ్డం అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

### జాతీయ అధ్యక్షులు పగిళ్ళ సత్యం.



**మునుగోడు, సెప్టెంబర్ 09(మనం న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సెప్టెంబర్ 10 న ఆదివారం రోజున చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని మండలాధ్యక్షులు బాతరాజు సత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ రజకుల హక్కుల కోసం రాజాధికారం కోసం తెలంగాణ ప్రజలకు హక్కుల కోసం పోరాట స్ఫూర్తినీ నింపిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేవెళ్ళి సైదులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**త్రిపురారం, సెప్టెంబర్ 09 (మనం న్యూస్ ):** లి7 % లేని వాళ్ళ చేతుల్లో 7 పార్టీలాలి లిధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం డాక్టర్ విశారదన్ మహరాజ్ గారి పిలుపుమేరకు ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 7% లేని అగ్రకులాలు 7 రాజకీయ పార్టీలకు లినాయకత్వం వహించడం ఏమిటీలి అని లిధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు మహారాజ్లి మాట్లాడుతూ ఈ నాయకత్వ స్థానం నుండి అగ్రకుల దొరలు (వెలమ రెడ్డి కమ్మ ) తొలగి పోవాలన్నారు. ఆయా పార్టీ లన్నింటినీ 93% ఉన్న చేతిలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై జిల్లా కేంద్రంలో 11వ తేదీన అంబేద్కర్ చౌరస్తాలో నల్గొండ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శులు వెంకన్న ,ఎల్లయ్య, శ్రీను, ఉపాధ్యక్షులు గిరి ,జగన్ ,శంకర్.. కార్యదర్శులు వినోద్ ,రవి, వంశీ ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆల్ ఇండియా క్విజ్ కాంపిటీషన్

**నల్గొండ – సెప్టెంబర్ 9( మనం న్యూస్ ) :** హైదరాబాద్ ఆర్టీసీ కళాభవన్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇండియా రీజినల్ హెడ్ %=%.సత్యనారాయణ గారి ఆధ్వర్యం లో నిర్వహించిన యూ– జీనీయస్ అల్ ఇండియా క్విజ్ కాంపిటీషన్ 2023 పరీక్ష లో నల్గొండ నుండి సెయింట్ అల్ఫాన్సెస్ హైస్కూల్, %వ్రా=% హైస్కూల్, సాంధీప్ హైస్కూల్, శ్రీ చైతన్య హైస్కూల్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్, %వా% హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు సుమారుగా 50 మంది వీరితో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాస మూర్తి గారు, చీఫ్ మేనేజర్ రఘునయ్య గారు %దీ=వీ ఖ%. యుగెంధర్ గారు, మరియు నల్గొండ యూనియన్ బ్యాంక్ సిబ్బంది,హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

## భట్టి విక్రమార్కను కలిసిన బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** గాంధీ భవన్ లో సీఎల్పీ నేత బట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసి పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టిపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ బీర్ల ఐలయ్య.అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి ని నివాసంలో ఆత్మీయంగా కలసి కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసి) లో మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.

## పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం పార్టీ నిరసన

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఆత్మకూరు మండలం కప్రాయపల్లి గ్రామంలో శనివారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో, దేశంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు కొనలేని విధంగా రోజురోజుకు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయని అన్నారు. కుల, మత, ఘర్షణలు, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, జీఎస్టీ పేరుతో, పన్నుల బారంతో, బియ్యం, పప్పు, కూర గాయాలు, వంట నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న మొన్నటి వరకు రూ. 1200లు ఉన్న గ్యాస్ ధర ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలను, దృష్టిలో పెట్టుకొని, 200/ రూపాయలు తగ్గిస్తునట్లు ప్రకటించారు. కానీ మోడీ అధికారంలోకి రాక ముందు కేవలం 500 రూపాయలు ఉన్న గ్యాస్ ధర, మోడీ ప్రభుత్వం ఈ తొమ్మిదేండ్ల కాలంలో ఏకంగా రూ 1200 వందల రూపాయలకు పెరిగిన విషయాన్ని, ఎన్నికల కోసం 200 తగ్గించిన విషయాన్ని కూడ ప్రజలు గమనిస్తూనారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించారు. మళ్ళీ ఎన్నికల్లో గెలవాలని, కొత్త, కొత్త, హామీలతో, ప్రజల ముందుకు వస్తున్నారని, ఈ ఎన్నికల్లో ప్రజలు, వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి పొనగాని బిక్షపతి, బద్దం ఇంద్రారెడ్డి మేడ బోయిన సంజీవ, పంజాల వీరమ్మ, బ్రహ్మాచారి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




## చండూరు లో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటుకు భవనం పరిశీలన



**చండూరు- సెప్టెంబర్ 9( మనం న్యూస్) :** చండూరు మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయానికి ఖాళీగా ఉన్న శ్రీ శక్తి భవనాన్ని కేటాయించారు. ఆ భవనం అసంపూర్తిగా ఉండడంతో పున నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. భవనాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు శనివారం సందర్శించారు. ఆర్డిఓ కార్యాలయాన్ని అన్ని విధాల సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న స్థానిక కౌన్సిలర్లు ,తాసిల్దార్ ,ఇతర అధికారులు, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మునుగోడు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

**మాల మహానాడు మండల అధ్యక్షుడు చలి చీమల యాదగిరి.**



**మునుగోడు, సెప్టెంబర్ 09(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఊకొండి గ్రామానికి చెందిన చెందిన మాల మహానాడు మండల అధ్యక్షులు చలి చీమల యాదగిరి మాట్లాడుతూ మునుగోడు మండలానికి రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మండలానికి వంద పడకల ఆసుపత్రి ఇంటర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలు మునుగోడు పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి కోరారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**మునుగోడు సెప్టెంబర్ 09(మనం న్యూస్):** మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రివర్యులు సీఎం కెసిఆర్ చిత్రపటానికి మంత్రి కేటీఆర్ కి మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి కి ఎమ్మెల్యేకూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు మాట్లాడుతూ చేనేత మిత్ర పథకాన్ని ప్రకటించిన వెంటనే కార్మికుల అకౌంట్లో జమ చేయడం జరిగింది సీఎం కేసీఆర్ గారికి చేనేత కార్మికులం ఎంతో రుణపడి ఉంటామని ఆయన అన్నారు గత ప్రభుత్వాలు ఏనాడు కూడా చేనేత కార్మికుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు. కేసీఆర్ గారి ప్రభుత్వం చేనేత కార్మికుల గురించి అనేక పథకాలు పెడుతూ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోకు, ఎంపీటీసీల పురం మండల అధ్యక్షుడు చెరుకు కృష్ణయ్య, కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు చిలుకూరి మధు, చెరుకుపల్లి లక్ష్మయ్య, పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు మిర్యాల మధుకర్, చెరుకు సత్యనారాయణ, రవిరాల కుమారుస్వామీ, పూల వెంకటేశం, కర్నాటి రాజు, సామలయాదగిరి, జి నరేందర్ గుర్రం నరసింహా, సింగం కృష్ణయ్య, దోర్నాల శీను, పాలాది కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న బొట్టు అబ్బయ్య, తడిసిన మల్లారెడ్డి



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యుడు బొట్టు అబ్బయ్య, మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డిలు ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గా దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్ లోని నాంపల్లి లో గల బీజేపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డికి దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటకు ఆర్థిక సహాయం చేసిన దిడ్డికాడి భగత్.



**భువనగిరి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని స్థానిక 7వ వార్డు హనుమాన్ వాడలో మోర నర్సింగ రావు (గాజుల గురు స్వామి) కూతురి వివాహం అయినందున వారి కుమార్తెకు వార్డు కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ వారి స్వంత నిధులతో రూ. 10,000లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ చైర్ పర్సన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వార్డు అధ్యక్షులు నరాల రమేష్, వార్డు సెక్రటరీ దిడ్డికాడి శీను, వార్డు ఇంచార్జ్ జగదీష్ చారి, పిట్టల శేఖర్, యాట గణేష్, మణికంత, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అప్రజా స్వామీకం

**రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న జగన్ ప్రభుత్వం.....**
**ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయింది........**

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 9 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం వినతిపత్రం అందజేసిన జిల్లా నాయకులు జడ రాములు యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలలో చంద్రబాబు లోకేష్ కూ వస్తున్న ఆదరణ చూసి అక్రమ అరెస్టులు చేస్తున్న ఓర్వలేని జగన్ ప్రభుత్వాన్ని వెంటనే భర్త రఫ్ చేయాలని కోరారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజస్వామికం అని అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలంగాణ తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు జడ రాములు యాదవ్ తెలిపారు అనంతరం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మచ్చలేని మనిషి మీద బురద జల్లడమే లక్ష్యం గా లేనిపోని అక్రమ కేస్ లు పెట్టీ ఆయనను అరెస్ట్ చేశారు అని తెలిపారు లక్ష కోట్ల రూపాయల అవినీతి 40 పైగా కేస్ లలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన అవినీతి మరకలు అందరికి అంటించాలని చూస్తున్నారని తెలిపారు .చంద్రబాబు అరెస్ట్ జగన్ కక్ష్య పూరిత ధోరణికి నిదర్శనం ప్రజల సొమ్ముతో జీతాలు గా తీసుకొంటున్న పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా చెప్పినట్టు నడుచుకోవడం దారుణం అని తెలిపారు. దాదాపు 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని మనిషి చంద్రబాబు నాయుడు దాదాపు 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి, 32 కేసుల్లో ప్రథమ ముద్దాయిగా ఉన్న వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ఇదే విధంగా జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఎండి జానీ మియా మండల నాయకులు షేక్ రసూల్ జయ రామాచారి కట్టా అనంతరెడ్డి గుండెబోయిన మల్లయ్య యాదవ్ కుక్కడం గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట రమేష్ మండల నాయకులు పందిరి బిక్షం మండల నాయకులు జడ సైదులు యాదవ్ మండల నాయకులు రాచూరి రవికుమార్ షేక్ ఆఫ్జల్ మంచికంటి జాన్ రెడ్డి శేషు మల్లయ్య పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాతలకు ప్రశంసా పత్రాలు పంపిణి



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 9 (మనం న్యూస్):**ఆత్మకూరు మండల కేంద్రం లో గత నెలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన నేతాజీ యువజన మండలి ఆత్మకూరు సభ్యులకు శనివారం రాష్ట్ర గవర్నర్ చే పంపబడిన ప్రశంసా పత్రాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ రక్తదానం ఎందరి ప్రాణాలనో కాపాడుతుందని సహకరించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు శంతన్ రాజు, మురళీ కృష్ణ, సుభాష్ రెడ్డి కిరణ్, శివాజీ, మహేశ్. దుశ్యంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మదీనా మసీదులో అఖిలభారత కురాన్ పోటీలు

**– హాజరైన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ, సెప్టెంబర్ 9 (మనం ప్రతినిధి ) :** నల్లగొండ మదీనా మస్జిద్ లో జరుగుతున్న రెండవ అఖిల భారత ఖురాన్ మరియు అజాన్ పోటీలకు ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి మాట్లాడుతూ మొదటి సారి 2010 సంవత్సరంలో ఖురాన్ పోటీలు నిర్వహించినప్పుడు ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను నల్లగొండ శాసన సభ సభ్యుడిగా, మంత్రి హెూదాలో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. పవిత్ర గ్రంథం ఖురాన్ ప్రపంచానికి ఒక మార్గదర్శకం అని ఆయన అన్నారు. ఖురాన్ ఒక విశ్వాసాన్ని, ఐక్యతను మరియు వ్యక్తిగత జీవితంలో వృద్ధిని ప్రోత్సహిస్తుందని ఆయన గుర్తచేశారు. ఖురాన్ పోటీలు నిర్వహిస్తూ యువతలో ఒక అ ం క ి త ్ బ ి ా వ ం పెంపొందించడానికి రేయి పగలు కృషి చేస్తున్న ఖిరాత్ కమిటీ ప్రత్యేకించి హాఫిజ్ ఖారి మొహమ్మద్ నిజాముద్దీన్ పట్టుదలను ఆయన కొనియాడారు.




# లోక్ అదాలత్ తో ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యాయి

**– జిల్లా న్యాయమూర్తి మారుతి దేవి**

**భువనగిరి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, యాదాద్రి-భువనగిరి అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతి దేవి మరియు కార్యదర్శి .కె. మురళీమోహన్ల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా భువనగిరి, ఆలేరు, రామన్నపేట్ మరియు చౌటుప్పల్ కోర్టుల పరిధిలులలో శనివారం జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మారుతి దేవి కోర్టు ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె దశరధ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, స్పెషల్ మెజిస్ట్రేట్ జావిద్, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీసు వి. రవికుమార్ , ట్రాఫిక్ ఎ. సి. పి ప్రభాకర్ రెడ్డి, పి. పి. సత్యనారాయణ, ఎపిపి సౌజన్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో సంస్థ అధ్యక్షులు ఇంచార్జి ప్రధాన జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి మాట్లాడుతూ కక్షిదారులు తమ యొక్క కేసులను త్వరితగతిలో పరిష్కరించుకొనుటకు లోక్ అదాలత్ వ్యవస్థ న్యాయ సేవా అధికార సంస్థ చట్టంలో రూపొం దించబడి ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువలో అయ్యాయని, చిన్న తగాదాలతో కుటుంబం విచ్చిన్నం చేసుకోవటమే కాకుండా ఆర్ధికంగా, సామాజికంగా క్రుంగి పోగూడదని తెలిపారు. అదనపు డి.సి.పి. రవికుమార్ మాట్లాడుతూ రాజీ పడదగు కేసులను పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్ వెసులుబాటు కల్పించిందని, కానీ తిరిగి నేరాలు చేయకూడదని, నేర ప్రవృత్తిని విడనాడాలని తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ సమాజంలో కలతలు లేకుండా చట్ట ప్రకారం ప్రజలు నడవాలని , లోక్ అదాలత్ నకు న్యాయవాదులు పూర్తి సహకారం అందచేస్తున్నారని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లలో జిల్లావ్యాప్తంగా 42 సివిల్ కేసులు, 4173 క్రిమినల్ కేసులను మొత్తంగా 4218 కేసులను పరిష్కరించడం జరిగింది. అంతేకాకుండా ఎస్.బి.ఐ. మరియు బిఎస్ఎన్ఎల్ వారి బకాయి పడ్డ బిల్లులకు సంబంధించి ఒకే దఫాలో పరిష్కరించుకొనుటకై .ప్రీ లిటిగేషన్ 36 కేసులను మరియు 1070 ఇతర కేసులను మొత్తంగా 5324 కేసులును పరిష్కరించటం జరిగిందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో ఆస్థి బాగాల పంపిణికి చెందిన పాత కేసులు పరిష్కరించటం జరిగిందని న్యాయమూర్తులు తెలిపారు.




## అమ్మాయిలు ధైర్యంగా ఉండాలి ఆత్మహత్యలు చేసుకోవద్దు



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన మనీషా , శివాని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎంతో మనో ఆవేదనకు గురి చేస్తుంది అని అన్నారు . అమ్మాయిలు ఆత్మహత్యలు చేసుకోవొద్దు ధైర్యంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం ఆత్మహత్యలపై సమగ్రంగా విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న మనీషా, శివాని కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని కోరారు .

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీసుచందర్ గౌడ్



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** మండలంలోని పల్లెర్ల గ్రామ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి తండ్రి నాయిని ముత్యం రెడ్డి శుక్రవారం రాత్రి మరణించడంతో వారి కుటుంబాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కొర్డినెటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మెడి శ్రీనివాస్, నాయకులు లోడి రాజేందర్, జమ్ముల కృష్ణారెడ్డి, ఏనుగు మధుసూదన్ రెడ్డి, లోడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విపస్య స్కూల్లో ఘనంగా వనమహోత్సవం



**నల్గొండ**

**సెప్టెంబర్ 9( మనం న్యూస్) :** పట్టణంలో ని విపస్య స్కూల్లో గ్రీన్ డే సందర్భంగా శనివారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల యొక్క ప్రాధాన్యతను వివరించారు అనంతరం ఉపాధ్యా యులు విద్యార్థులతో కలసిఅరటి ఆకుల్లో మన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భరన్, ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

# చిట్యాలలో అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి జాతర పండుగ



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 9, (మనం న్యూస్ ):** మండల కేంద్రం లోని చిట్యాల గ్రామ శివారులో కొలువైన ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం న%శీ%దు శనివారం అంగరంగ వైభవంగా స్వామి వారి జాతర పండుగ ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించినారు. ఈ పండుగ సందర్భంగా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ల పై సుందరవ%శీ%నముగా , విద్యుత్ దీపాలతో అలకరించి తీర్చిదిద్దిన ప్రభలు పలువురిచూపులను ఆకట్టుకొన్నాయి. అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో భక్తులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది మొక్కలు తీర్చుకొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదతానంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా విచ్చేసిన మండల ప్రజా ప్రతినిధులనకు ,ఎస్. ఐ హరిబాబును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎస్. ఐ హరి బాబు,మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కొత్త మర్రెడ్డి,బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాశయ్య, ఉప సర్పంచ్ గడగండ్ల సైదమ్మ, మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన రామారావు, మాజీ ఎంపీటీసీ కూరాకుల వెంకటేశ్వర్లు, జానపాటి మస్తాన్, వ ా క ్ ం ్ బ ో ం ు ు న ఆంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన బీఆర్ఎస్ యువజన నాయకులు పగిళ్ళ రాము



**మునుగోడు, సెప్టెంబర్ 09(మనం న్యూస్):** మండల కేంద్రంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన బొడ్డుపల్లి పార్వతమ్మకు 22000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని బీఆర్ఎస్ యువజన నాయకులు పగిళ్ల రాము బాధితురాలి కుటుంబానికి అందజేశాడు. ఉప ఎన్నికల్లో భాగంగా మండల ఇన్చార్జిగా ఉన్న నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికీ చెక్కుకు సహకరించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కీ ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు రైతులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు సీఎం కేసీఆర్ కు అబి నందనాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొల్గురి లింగయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్, వార్డ్ మెంబర్ జనగాం నరసింహ, మునుగోటి శీను, యువజన నాయకులు మహేష్, లింగస్వామి, భాను, శంకర్, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టను సుందరంగా తీర్చిదిద్దుకోవాలి

**– 2.60 ఓట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**
**– ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 9 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్ వేలకోట్ల రూపాయలతో యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని పునర్నిర్మానం చేశారని కొండ కింద యాదగిరిగుట్టను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని దీనికోసం ఎన్ని నిధులు తేవడానికి సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు.యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట పురపాలక సంఘానికి 2.60 కోట్లతో 12 వార్డ్ లలో సిసి రోడ్ల ను టియుఎఫ్ ఐడిసి నిధుల వెచ్చించి వేయుచున్న సి సి రోడ్లకు శనివారం ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట లోని ప్రతి సీ సీ రోడ్డు నాణ్యత ప్రమాణాలను పాటించి వేయాలని అన్నారు. ఇప్పటివరకు యాదగిరిగుట్టలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశామని అన్నారు. మంత్రి కేటీఆర్ ను వేడుకోగా 50 కోట్ల రూపాయలను సాంక్షన్ చేశారని ఇప్పటికే 25 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ భవనానికి నిధులు మంజూరు అయ్యాయని శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మునిసిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆశీస్సులతో యాదగిరిగుట్టలో అభివృద్ధి చేసుకుంటున్నామని యాదగిరిగుట్టను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత మాపై ఉన్నది అని అన్నారు. యాదగిరిగుట్ట లోని పలు సిసి రోడ్ల నిర్మాణం కోసం 2.6 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మెడబోయిన కాటం రాజ్ యాదవ్, కౌన్సిలర్లు గౌలీకర్ అరుణ రాజేష్,బూడిద సురేందర్,సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్,ముక్కార్ల మల్లేష్ యాదవ్, దండబోయిన అనిల్ యాదవ్,ఆవుల మమతసాయి యాదవ్,తాల్లపల్లి నాగరాజు గుప్త,బిట్టు సరోజ హరీష్,బబ్బురి మౌనిక శ్రీధర్, కోప్షన్ సభ్యులు.పెరబోయిన పెంటయ్య, సయ్యద్ బాబ, గోర్ల పద్మ,,%వీణ% రిజ్వనయాకుబ్,మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటెయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్,కసావు శ్రీనివాస్ గౌడ్,పపట్ల నరహరి,పెరబొయిన సత్యం,శిక శ్రీనివాస్,ముఖర్ల సతీష్,గుండ్లపాల్లి లింగం,కటేకర్ పవన్,కళ్లెం స్వాతి సంపత్,,గడ్డం చెంద్రం,లకన్,గంజి సూర్యనారాయణ, పురుషోత్తం, నర్సిరెడ్డి,ప్రవీణ్,నరేష్ ,ఉదయ్,,జమల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**–సిపిఎం మండల కన్వీనర్ జట్టంగి సైదులు**



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 9, (మనం న్యూస్ ):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం అడవిదేవులపల్లి మండల కన్వీనర్ జట్టంగి సైదులు అన్నారు. పార్టీ పిలుపు మేరకు శనివారం ముదిమాణి క్యం గ్రామంలో జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఈడి, సిబిసి, ఐడి, ఎన్నికల కమిషన్, పార్లమెంటరీ కోర్టులను తమ జేబు సంస్థలుగా వాడుకొని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని తెలిపారు.. పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలనువిపరీతంగా పెంచేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం సబ్కా సాత్, సబ్కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని ఆయన దుయ్యబట్టారు. ఏటా కోటి ఉద్యోగాలన్న మోడీ ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ద్వసం చేశారన్నారు. అర్హులైన వారందరికీరేషన్ కార్డులు, వృద్ధాప్యపెన్షన్లు ఇవ్వాలని కోరినారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలునిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనివారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణ మాఫీ తో సహా వడ్డీ మాఫీ చేయాలని, గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. మతోన్మాద మోడీ సర్కార్ ను గద్దె దించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ సర్వయ్యా,తెలంగాణ గిరిజన సంఘం మండల బాధ్యులు హన్మంతు,జానయ్య,సైదులు, బాల సైదులు,నాగయ్య, ,అచయ్య, సీతారాములు,లింగం,తదితరులుపాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతుండ్రు..!

**– మిర్యాలగూడలో బీఆర్ఎస్ జండా ఎగరేస్తాం..! – ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 09 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుకు ఆకర్షితులై బీఆర్ఎస్ లోకి చేరుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ దివంగత మాజీ కౌన్సిలర్ జన్నపాల గురువయ్య కుమారుడు జన్నపాల సందీప్ తో సహా 50 మంది వివిధ పార్టీలకు చెందిన యువకులు, మహిళలు, ఇతర శ్రేణులు ఆ వార్డు వార్డు ఇంచార్జ్ నందకిషోర్ అధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. కాగా వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఏ ఆపద ఎదురైన ఏ టైం లో నైనా సంప్రదిస్తే తగిన న్యాయం చేస్తామన్నారు. ప్రజల అందరీ మద్దతుతో మరో మారు మిర్యాలగూడ, రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అద్యక్షులు చిమట యాదగిరి, ఎలుగుబెల్లి నాగరాజు, చిమట వెంకట్రామయ్య, జన్నపాల విజయ్ పాల్గొన్నారు.

## కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ను అభినందించిన ఎంపీపీ



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 9, (మనం న్యూస్ ):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ పట్టణం నందు గణిత ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తు విద్యా రంగంలో, సామాజిక సేవలు గుర్తింపు గా పుడమి సాహితీ వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో ఇటివల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్మారక పురస్కారం అందుకున్న కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ను మండల ఎంపీపీ ధానావత్ బాలాజీ నాయక్ శనివారం వారి నివాసం లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసిఅభినందనలు తెలిపారు. వారి వెంట మండలబి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను,మొల్కచర్ల ఎంపీటీసీ కుర్ర కాంతి, జిలకర కుంట తండా సర్పంచ్ కుర్ర ఫకీరా,చిట్యాల బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాశయ్య, ఉల్సాయిపాలెం ఉప సర్పంచ్ స్వామి పాల్గొని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో కొర్ర కృష్ణ కాంత్ నాయక్'కు ఘన సన్మానం



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 9, (మనం న్యూస్ ):** ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురుపుజోత్సవం మరియు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవంకార్యక్రమంను శుక్రవారం మిర్యాలగూడ పట్టణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ను పురస్కరించుకొని ఎం ఈ ఓ బాలాజీ నాయక్, బ్రహ్మ కుమారీ శకుంతల,బికే.రామ్ మోహన్,బికే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిదులుగా పాల్గొని ఇటీవల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక అవార్డు అందుకున్న కొర్ర కృష్ణకాంత్ నాయక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ... బ్రహ్మకుమారి శకుంతల మాట్లాడుతూ పాఠ్యాంశం లోని బోధనా తో పాటు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని,భగవంతుని దీవెనలు విద్యార్థులకు అందించే వారే నిజమైన గురువులు అని అన్నారు. మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధనతో పాటు ఆధ్యాత్మిక బోధనలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు సన్మానించారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు:ఏవో అర్చన



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 9, (మనం న్యూస్ ):**యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖాధికారి ఏవో అర్చన అన్నారు.శుక్రవారం నాడు మండల కేంద్రం లోని ఎరువుల దుకాణంలో తనిఖీలు చేసిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు ఎవరైనా యూరియా ఎమ్మార్పీ ధరకే అమ్మలని అధిక ధరలకు అమ్మినట్లైతే శాఖ పరమైన కఠిన చర్యలు తీస్కొబడతాయని తెలిపారు.ఎరువులు,పురుగుమందులు అధిక ధరకు విక్రయించే దుకాణాలపై చర్యలు తీసుకొని దుకాణ లైసెన్సును రద్దు చేస్తా మన్నారు. మండలంలో యూరియా కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మితే, రైతులు ద్వారా తమకు ఫిర్యాదులు అందిన చర్యలు తప్పవని హేచ్చరించారు.అలాగే రైతులు కూడా కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లు లు ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రావుల నరేష్, మహేష్ మరియు డీలర్లు క్రిష్ణ, నాగేశ్వరరావు, కోటి,కొండలు,మరియు రైతులు పాల్గొన్నారు.